# సంపాదకీయం

## అధికారమే భావజాల బాంధవ్యం!

రాజకీయ కసరత్తులకు పురస్కారాలు ఉన్న పక్షంలో స్వర్ణ పతకాన్ని అందుకునేందుకు నితీశ్ కుమార్ నిస్సందేహంగా అందరికంటే ముందంజలో ఉంటారుబీ మొదటి మూడు స్థానాల్లో ఏదో ఒక దానిలో ఉండేందుకు చంద్రబాబు నాయుడు పోటీ పడతారు. నరేంద్ర మోదీకి నిన్న, మొన్న గట్టి ప్రత్యర్థులుగా ఉన్న ఈ నాయక ద్వయం నేడు ఆయన నమ్మకమైన మిత్రులుగా మారిపోయారు. ఇదొక సమూల మార్పు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందేందుకు జనతాదళ్ (యునైటెడ్), తెలుగుదేశం పార్టీలు సంపూర్ణ మద్దతునివ్వడమే అందుకొక తిరుగులేని నిదర్శనం. గత పది నెలల్లో పరిస్థితులు ఎంతగా మారిపోయాయి! జూన్ 2024 నాటి పరిస్థితులను గుర్తు చేసుకోండి. సార్వత్రక ఎన్నికలు ముగిసాయి. నరేంద్ర మోదీకి మెజారిటీ లభించలేదు. నితీశ్ కుమార్, చంద్రబాబు నాయుడు బీజేపీకి అవసరమైన సంఖ్యాధిక్యతను సమకూర్చేందుకు సమ్మతించారు%–%షరతులతోనే సుమా! మరి వారే ఇప్పుడు నరేంద్ర మోదీ ఆధిపత్యాన్ని ఎటువంటి మినహాయింపులు లేకుండా అంగీకరిస్తున్నారు.

అధికార రాజకీయాలలో మనుగడను కాపాడుకునేందుకు సైద్ధాంతిక నిబద్ధతలకు ఎంత సులువుగా తిలోదకాలు ఇవ్వడం జరుగుతుందనేదానికి నితీశ్ కుమార్ రాజకీయమే ఒక తిరుగులేని ఉదాహరణ. నరేంద్ర మోదీ 2013లో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించినప్పుడు ఆయనపై మొట్టమొదట తిరుగుబాటు చేసింది బిహార్ ముఖ్యమంత్రే కాదూ? మోదీ ఉన్నతిని ప్రతిఘటించిన నితీశ్ కుమార్ ఎన్డీఏ నుంచి వైదొలిగారు. ఒక ‘మతతత్వ’ శక్తికి వ్యతిరేకంగా, దానిని సమర్థంగా అడ్డుకోగల ఒక లౌకికశక్తిగా తనను తాను ఆయన నిలుపుకున్నారు. అయితే 2002 గుజరాత్ మారణ కాండ నాటి నుంచి రగులుతున్న సైద్ధాంతిక ఘర్షణతో పాటు, పెరుగుతున్న వైయక్తిక పోటీ కారణంగానే ఆనాడు ఎన్డీఏ నుంచి నితీశ్ నిష్క్రమించారని చెప్పక తప్పదు. 2013లో ‘సద్భావన యాత్ర’ సందర్భంగా టోపీ పెట్టుకునేందుకు మోదీ నిరాకరించడంపై నితీశ్ ఇలా ప్రతిస్పందించారు: ‘దేశాన్ని పరిపాలించేందుకు ప్రతి ఒక్కరినీ మీతో కలుపుకోవాలి.. అందుకు కొన్ని సందర్భాలలో టోపీ ధరించాల్సి ఉంటుంది... మరికొన్ని సమయాలలో నుదుట తిలకం పెట్టుకోవాల్సి ఉంటుంది.’ నితీశ్ అలా తన ‘మృదు’ రాజకీయ లౌకికవాదాన్ని నిర్వచించారు. మోదీ బ్రాండ్ హిందూత్వ, తన లౌకికవాదం మధ్య వ్యత్యాసాన్ని ఆయన ఆ విధంగా చాటి చెప్పారు.

నితీశ్, మోదీ నాయకత్వ శైలులు పరస్పర విరుద్ధ మైనవి. పన్నెండు సంవత్సరాల అనంతరం, ఈ పరస్పర విరుద్ధాల ఘర్షణలో విజేతగా మోదీ వెలుగొందుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమిని నిర్మించి, దాని నాయకుడుగా ప్రధానమంత్రి నాయకత్వాన్ని సవాల్ చేసిన నితీశ్ కుమార్ ఇప్పుడు మోదీ దర్బార్‌లో ఒక సామంతుడుగా ఉన్నారు! క్షీణిస్తున్న ఆరోగ్యంతో నిస్సహాయుడైపోయిన నితీశ్ మోదీ మహాశక్తిని కనీసమాత్రంగానైనా ఎదుర్కోలేకపోతున్నారు. అందుకే మోదీకి పూర్తి మద్దతుదారుగా మారిపోయారు. అయితే ముస్లింల సంక్షేమం పట్ల తమ నాయకుడి నిబద్ధతలో ఎటువంటి మార్పులేదని నితీశ్ అనుయాయులు వాదిస్తున్నారు. అయితే ఇవన్నీ పసలేని మాటలే. జనతాదళ్(యు) రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడల్లో ఆ సంక్షేమ సంకల్పాలకు అంతకంతకూ ప్రాధాన్యం తగ్గిపోతోంది. ఇది వాస్తవం. భారతీయ జనతా పార్టీకి నితీశ్ కుమార్ ఒక ఆవశ్యక మిత్రుడు. ఒక ఉపయోగకరమైన రాజకీయ చిహ్నం. వచ్చే నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో తమ బలాన్ని పెంపొందించుకునేందుకు నితీశ్ మద్దతు అవసరం చాలా ఉంది.

చంద్రబాబు నాయుడి రాజకీయ పరిణామం భిన్నమైనది. అదొక క్లిష్టమైన అధ్యయన అంశం. బీజేపీకి చెప్పుకోదగిన ప్రజాబలం లేని రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి. పరిపాలనా ప్రజ్ఞ ఉన్న నాయకుడు. రాజకీయ అనుభవమూ అపారంగా ఉన్న నేత. బీజేపీపై ఏ మాత్రం ఆధారపడవలసిన అవసరం లేకుండానే ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో కొనసాగగల సామర్థ్యం చంద్రబాబుకు ఉన్నది. మరి ఇదే నాయకుడు 2019లో నరేంద్ర మోదీపై ధ్వజమెత్తారు. మోదీ నాయకత్వాన్ని వ్యతిరేకించారు. ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రిని ఒక ‘ఉగ్రవాది’ అని కూడా ఆ చంద్రబాబు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలు మొదటి నుంచీ కేంద్రంతో ‘ఒప్పందాల ఆధారితమైనవిగానే ఉన్నాయి. 1990ల నాటి సంకీర్ణ రాజకీయాల యుగంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి, వాజపేయి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రధాన మద్దతుదారు, ఆ ప్రభుత్వాలను నిలబెట్టిందీ చంద్రబాబే. ఇప్పుడు అవశేష ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా కేంద్రంతో ఇప్పుడూ గతంలో వలే ఒక ‘ఒప్పందం’ కుదుర్చుకున్నారు. ఆర్థిక వనరులు కొరవడిన ఆంధ్రప్రదేశ్‌కు గరిష్ఠ స్థాయిలో ఆర్థిక సహాయమందించాలన్నదే చంద్రబాబు షరతు. ఆ ఆర్థిక తోడ్పాటు కోసమే వివాదాస్పద చట్టం విషయంలోనూ ఆయన కేంద్ర ప్రభుత్వానికి గట్టి దన్నుగా నిలిచారు.

నితీశ్, నాయుడు ఇరువురూ ఒక విధంగా రాజకీయ మనుగడను ఒక కళగా రూపొందించారు, సాధన చేస్తున్నారు. సమయానుకూలంగా, రాజకీయ అవసరాలకు తగ్గట్టు అభిప్రాయాలు మార్చుకుని పట్టువిడుపులతో వ్యవహరించడం వల్ల అధికారంలో సుదీర్ఘకాలం కొనసాగడం సుసాధ్యమవుతుందనేది ఇరువురి అనుభవ పాఠం. అయితే నితీశ్, నాయుడి రాజకీయ ఎంపికలు సమకాలీన రాజకీయాలకు ఆధారంగా ఉన్న లౌకిక%–%మతతత్వ విభజనపై ఒక ఇబ్బందికరమైన ప్రశ్నార్థకాన్ని ఉంచుతున్నాయి. దృఢ విశ్వాసాలకు అనుగుణంగా వ్యవహరించడం కాకుండా స్వప్రయోజనాలు సాధించుకోవడమే ప్రధానమైపోయిన మన రాజకీయ వ్యవస్థలో నిబిడీకృతంగా ఉన్న కాపట్యాలను అవి బహిర్గతం చేస్తున్నాయి. నిర్వివాదమైన ఒక రాజకీయ సత్యాన్ని ఆ ఇరువురి దృక్పథాలు పునరుద్ఘాటిస్తున్నాయి: ‘నిర్దిష్ట అంశాలపై మీ వైఖరి ఏమిటి అనే దానిపై మీ అధికార భవితవ్యం అనేది ఆధారపడి ఉన్నది’. ఈ రాజకీయ ప్రక్రియలో లౌకిక రాజ్యాంగ విలువలు క్రమంగా నిరర్థకమైపోయాయి. ఇండియా కూటమితో ఉన్నప్పుడు ‘లౌకికవాది’ అయిన నితీశ్ కుమార్ బీజేపీతో చేతులు కలిపిన తరువాత మతతత్వవాది ఎలా అయ్యారు? చంద్రబాబుకూ ఈ ప్రశ్న వర్తిస్తుంది.

ఈ నేపథ్యంలో మనకు మిగిలింది అవకాశవాద ‘లౌకిక’ రాజకీయాలే. సూక్ష్మ తేడాలతో అందరూ ఈ సంకుచిత రాజకీయాలనే అనుసరిస్తున్నారు. అయినా రాజకీయాలలో మత ప్రమేయాన్ని వ్యతిరేకిస్తుంటారు. స్వీయ ప్రయోజనాలకు మతతత్వవాదులతో రాజీ పడేందుకు వెనుకాడరు. అధికార లబ్ధే కదా అందరి పరమ ధ్యేయం! మత ప్రమేయం లేని, మతతత్వ రాజకీయాలను సమయానుకూలంగా సమరీతిలో ఆచరించడాన్ని ఒక కళగా తీర్చిదిద్దడంలో కాంగ్రెస్ పరిపూర్ణత సాధించింది. షాబానో కేసు సందర్భంలో ఇస్లామిక్ ఛాందసవాదుల ఒత్తిళ్లకు లొంగిపోయి, వారు అభిలషించిన విధంగా నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ఆ తరువాత హిందూత్వ వాదులను సానుకూలం చేసుకునేందుకు బాబ్రీ మసీదు గేట్లు తెరిపించింది. పర్యవసానంగా జరిగిందేమిటో మనకు తెలిసిన చరిత్రే. ఇక సోషలిస్టులు, విస్తృత జనతా పరివార్‌కు కాంగ్రెస్ వ్యతిరేకతే ఊపిరి. ఆ జాతీయ రాజకీయ పక్షాన్ని అంత తీవ్రంగా వ్యతిరేకించే ఈ సోషలిస్టులు లౌకిక రాజకీయాలకు నిష్ఠగా నిబద్ధమయ్యారా? కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేయడమే వారి లక్ష్యం. అందుకు బీజేపీతో జట్టు కట్టేందుకు సోషలిస్టులు, ఇతర జనతా పరివార్ ఎప్పుడూ వెనుకాడలేదు. ఇక ముందూ వెనుకాడబోరని నిశ్చితంగా చెప్పవచ్చు. ప్రాంతీయ పార్టీలు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే మొదలైనవి గతంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాలలో

అసెంబ్లీలో కూడా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..

## ఎమ్మెల్సీ కవిత డిమాండ్

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌పై కాసేపటి క్రితం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారని తెలిసింది. కానీ పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో కూడా ఏర్పాటు చేయాలి. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అని కవిత స్పష్టం చేశారు.
తెలంగాణ జాగృతి సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సంస్థ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని సాధించుకున్నాం. అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. 42 శాతం రిజర్వేషన్ల సాధన యుద్ధం ఇక్కడ ఆగదు.. ఢిల్లీ వరకు వెళ్తుంది. కులగణన సరిగ్గా జరగలేదని అనేక మంది ఫిర్యాదులు చేశారు. తమ వివరాలు సేకరించలేదని లక్షలాది కుటుంబాలు చెబుతున్నాయి. కాబట్టి కులగణన వివరాలను గ్రామాల వారీగా బహిర్గతం చేయాలి. ఇవన్నీ న్యాయమైన డిమాండ్లు%ౌ% ప్రభుత్వం కచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలి అని కవిత పేర్కొన్నారు.

## ఏడాదిన్నర పాలనలో పుష్ప.. హైడ్రా.. మూసీ తప్ప హామీల అమలు లేదు: ఎంపీ అర్వింద్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తోందని.. ఆర్థిక క్రమశిక్షణ లేని జీరో పరిపాలన సాగుతోందని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఏడాదిన్నర పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ మీద పడ్డారు తప్పితే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఎంపీ అర్వింద్.. ప్రభుత్వ పరిపాలనా తీరుపై విమర్శలు గుప్పించారు.
“ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, విద్యా భరోసా కార్డు, చేయూత, ఆరోగ్యశ్రీ, లక్ష రూపాయలు, తులం బంగారం.. ఇలా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక తూము కట్టలేదు. సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోతోంది. మాజీ సీఎం కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే రేవంత్ రెడ్డి పక్కనా ఉన్నారు. రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైలులో వేస్తే.. రేవంత్ కనీసం ప్రయత్నం కూడా చేయడం లేదు. ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌లో పడుకుంది. ప్రతిపక్ష పదవి ఎందుకు తీసుకున్నారు?కేసీఆర్ వ్యవస్థను విధ్వంసం చేసి దోచుకుతిన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి భయపెట్టిస్తున్నారు.. బుల్డోజర్లు పంపిస్తున్నారు. భాజపా నేతలను తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వనని రేవంత్ రెడ్డి అహ్మదాబాద్‌లో అన్నారు. లేటెస్టుగా మల్క కొమురయ్య, అంజిరెడ్డి కాళ్లు పెట్టారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసి దిల్లీకి పంపడం తప్పితే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం మీద చర్యలు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డిని మార్చాలని అధిష్ఠానం చూస్తోంది” అని అర్వింద్ పేర్కొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం వేల ఎకరాలను తన వారికి కట్టబెట్టింది: మహేశ్‌కుమార్‌గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పదేళ్ల పాలనలో గత భారాస ప్రభుత్వం వేల ఎకరాలను విక్రయించిందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వేల ఎకరాలను తన వారికి కట్టబెట్టిందని విమర్శించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు.
“గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ చుట్టూ ఉన్న వేల ఎకరాలను కేసీఆర్.. తన వారికి అప్పనంగా అమ్ముకున్నారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేళ్లలో ఎందుకు పోరాడలేదు. హెచ్‌సీయూ భూములైతే.. కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదు? ఐఎంజీ సంస్థ బిల్లీరావుతో కమీషన్ మాట్లాడుకొని భూముల గరించి పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక సుప్రీంకోర్టులో పోరాడి 400 ఎకరాలను సాధించాం. ఈ ప్రభుత్వం కాపాడకుంటే 400 ఎకరాల భూమి ఐఎంజీ చేతికి వెళ్లి ఉండేది. బిల్లీరావుతో మాట్లాడుకున్న రూ. వేల కోట్ల కమీషన్ పోయిందనే అక్కసుతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఏ ప్రభుత్వం అయినా ఒక సంస్థ ద్వారానే రుణాలు సేకరిస్తుంది. కోకాపేటలో వేల ఎకాలను రూ.100 కోట్లకు ఎకరం చొప్పున అమ్ముకోలేదా? టీజీఐఐసీ ద్వారా తీసుకున్న రూ.10వేల కోట్ల రుణాలతో రైతులకు రుణమఫీ చేసింది ఈ ప్రభుత్వం. భారాస ప్రభుత్వం వేల ఎకరాలు అమ్ముకున్నప్పుడు పర్యావరణం గుర్తుకురాలేదా? పదేళ్లలో లక్ష ఎకరాలను డీఫారెస్ట్ చేసి అమ్ముకున్నారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు నిర్మిస్తే.. రాష్ట్ర ప్రజలకు లక్షల ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో భారాస చేసిన భూదోపిడీపై బహిరంగ చర్చకు కేటీఆర్ సిద్ధమా?” అని మహేశ్‌కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు.


## ఆర్‌టీఈ అమలుపై అఫిడవిట్ దాఖలు చేయండి.. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఆర్‌టీఈ వచ్చి 16 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాహక్కు చట్టం అమలులో ఉందని గుర్తుచేశారు. దీని ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని పిటిషనర్ కోరారు.
మరోవైపు గతేడాది అక్టోబర్‌లో విద్యాహక్కు చట్టంపై హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమల్లోకి తెస్తామని అందులో పేర్కొంది. దీని అమలుకు సంబంధించిన పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

## 14 X 14 అడుగుల సెల్.. 24 గంటల నిఘా: తహవ్వుర్ రాణాను ఎక్కడ ఉంచారంటే..?

ముంబయి ఉగ్రదాడి కుట్రదారు తహవ్వుర్ రాణా ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. నిరంతర నిఘా ఏర్పాటు చేసి అతడి కదలికలను దర్యాప్తు సంస్థ అధికారులు గమనిస్తున్నారు. తమ జ్యుడిషియల్ కస్టడీలో అతడి నుంచి కీలక విషయాలు సేకరించనున్నారు. ఈ క్రమంలో అతడిని ఎక్కడ, ఎలాంటి ఏర్పాట్ల మధ్య ఉంచారంటే..? తహవ్వుర్ రాణాను ఎన్ఐఏకు అప్పగించడంతో దిల్లీలోని సీజీఓ కాంప్లెక్స్ ప్రాంతమంతా కట్టుదిట్ట భద్రతలోకి వెళ్లిపోయింది. భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎందుకంటే ఆ కాంప్లెక్స్‌లోనే ఎన్ఐఏ భవనం ఉంది. దాని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న గదిలో ఇప్పుడు రాణాను ఉంచారు. 14 X 14 అడుగుల వైశాల్యంలో ఒక చిన్న గదిలో 24 గంటల నిఘా కోసం సీసీ కెమెరాలు అమర్చారు. ఆ గదిలో వివిధ అంచెల్లో డిజిటల్ సెక్యూరిటీ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. అతడు పడుకోవడానికి నేలపై బెడ్ వేశారు. ఆ రూమ్‌లోనే బాత్రూమ్ ఏర్పాటు ఉంది. ఆహారం, తాగునీరు, వైద్యసదుపాయాలు అన్నీ ఆ గదికే వస్తాయని తెలుస్తోంది. అనుమతి లేకుండా ఎవరు లోపలికి వెళ్లడానికి లేదు. కేవలం 12 మంది ఎన్ఐఏ అధికారులకు మాత్రం అనుమతి ఇచ్చారు.




భారత్‌లో తహవ్వుర్ రాణా.. అప్పగింత తొలి ఫొటో విడుదల
ముంబయి ఉగ్రదాడి కేసులో నిందితుడిగా ఉన్న తహవ్వుర్ రాణాను భారత్ విజయవంతంగా అమెరికా నుంచి తీసుకురాగలిగింది. గురువారం అర్ధరాత్రి రాణాను ఎన్ఐఏ అధికారులు దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు ప్రత్యేక జడ్జి ఎదుట హాజరుపర్చారు. ఆ సమయంలో ఈ కేసుతో సంబంధం లేని వ్యక్తులందరినీ కోర్టు నుంచి బయటకు పంపేశారు. సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్ ఎన్ఐఏ తరఫున కోర్టులో వాదనలను వినిపించారు. రాణా తరఫున దిల్లీ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవాది పీయూష్ సచ్‌దేవా వాదించారు. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు జడ్జి చందర్‌జిత్ సింగ్ వాదనలు విన్నారు. రాణాను 20 రోజుల పాటు తమ కస్టడీకి అనుమతించాలని ఎన్ఐఏ కోరగా.. 18 రోజుల కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. ప్రస్తుతం అధికారులు అతడిని ప్రశ్నిస్తున్నారు.

# శ్రీశైలం జల దోపిడి...

## చెన్నై తాగునీటి ముసుగులో ఏపీ కుట్ర

మొదటిపేజీ తరువాయి

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి మరిన్ని నీళ్లు దోచుకునేందుకు ఏపీ లైన్? క్లియర్ చేసుకుంటున్నది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ కెపాసిటీని లక్షన్నర క్యూసెక్కులకు పెంచుకున్న పొరుగు రాష్ట్రం.. దాని కింద నిర్మించిన శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ (ఎస్ఆర్ఎంసీ) ద్వారా పూర్తి స్థాయిలో నీటిని తరలించుకుపోయేందుకు వీలుగా వారం నుంచి లైనింగ్ పనులను స్పీడప్ చేసింది. ఇప్పటివరకు లైనింగ్ లేని ఈ కెనాల్ ద్వారా కేవలం 44 వేల క్యూసెక్కులనే తరలించే వీలుండగా.. రెండు, మూడు నెలల్లో లైనింగ్ పూర్తి చేయడం ద్వారా రోజూ 90 వేల క్యూసెక్కుల (8 టీఎంసీలు) చొప్పున తన్నుకుపోయేలా కుట్ర చేస్తున్నది. ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తున్నా, ఇరిగేషన్ అవసరాలకు నీళ్లను ఔట్ సైడ్‌బేసిన్‌కు తరలించడానికి వీల్లేదని బచావత్‌ట్రిబ్యునల్ అవార్డు చెబుతున్నా.. ఏపీ అవేవీ లెక్క చేయకుండా ముందుకెళ్తున్నది.
నాడు 1,500 క్యూసెక్కులకే అనుమతి..
శ్రీశైలం ప్రాజెక్టును కేవలం విద్యుదుత్పత్తి కోసమే వాడాలని 1973లో బచావత్ ట్రిబ్యునల్‌స్పష్టంగా చెప్పింది. హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ కాబట్టి.. నీటిని ఇరిగేషన్ అవసరాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడడానికి వీల్లేదని ఆదేశించింది. అది కూడా ఔట్‌సైడ్ బేసిన్‌లోని ఇరిగేషన్‌అవసరాలకు తరలించకూడదని పేర్కొంది. ఒకవేళ తరలించాల్సి వస్తే కేవలం ఇన్‌సైడ్ బేసిన్‌కే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఈ క్రమంలో 1977 అక్టోబర్ 28న జరిగిన అగ్రిమెంట్‌ప్రకారం.. చెన్నై తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఒక వాటర్‌ఇయర్‌లో 15 టీఎంసీలకు మించకుండా 1,500 క్యూసెక్కులతో కాల్వలను డిజైన్ చేయించాలని సూచించింది. కానీ, చెన్నైకి తాగునీటి ముసుగులో ఏపీ పాలకులు ఔట్‌సైడ్ బేసిన్ అయిన పెన్నా బేసిన్‌లోని రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించే కుట్రకు తెర లేపారు.
1980లలో మొదలైన ఆ జల దోపిడీ.. ఆ తర్వాత మరింత పెరిగి, ప్రస్తుతం రోజూ 8 టీఎంసీలు తరలించే స్థాయికి చేరింది. ఏపీ పాలకులు 1980లలో 44,600 క్యూసెక్కుల కెపాసిటీతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, 19,150 క్యూసెక్కుల సామర్థ్యంతో శ్రీశైలం రైట్‌మెయిన్ కెనాల్(అన్‌లైన్డ్), 48,525 క్యూసెక్కుల సామర్థ్యంతో బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టారు. 2005లో పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 1,56,100 క్యూసెక్కులకు, ఎస్ఆర్ఎంసీ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 81,975 క్యూసెక్కులకు పెంచారు. 2020లో ఎస్ఆర్ఎంసీ కెపాసిటీని 89,762 క్యూసెక్కులకు పెంచేలా లైనింగ్‌పనులను చేపట్టేందుకు ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఏడాది మే 5న జీవో 203 ఇచ్చింది. ఇప్పుడు ఆ పనులను స్పీడప్‌చేస్తోంది.

## వేసవి రద్దీ.. తిరుపతికి 14 ప్రత్యేక రైళ్లు.. వివరాలివే..!

మొదటిపేజీ తరువాయి

వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. తిరుపతి –మచిలీపట్నం– తిరుపతి మధ్య 14 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 13 నుంచి మే 25 వరకు ప్రతి ఆదివారం తిరుపతి– మచిలీపట్నం రైలు (07121)బీ ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే 26వరకు ప్రతి సోమవారం మచిలీపట్నం– తిరుపతి (07122) మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి.

### ఏపీ ఇంటర్ ఫలితాలు రేపే.. సులభంగా పొందొచ్చు ఇలా!

తిరుపతి–మచిలీపట్నం ప్రత్యేక రైలు (07121) ప్రతి ఆదివారం రాత్రి 10.20 గంటలకు తిరుపతిలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు మచిలీపట్నం చేరుకోనుంది. అలాగే, మచిలీపట్నం–తిరుపతి ప్రత్యేక రైలు (07122) ప్రతి సోమవారం సాయంత్రం 5.40 గంటలకు మచిలీపట్నంలో బయల్దేరి మరుసటిరోజు తెల్లవారుజామున 3.20 గంటలకు తిరుపతికి చేరుకోనుంది. ఇరువైపులా రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగే ఈ ప్రత్యేక రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్‌తో పాటు జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### చర్లపల్లి-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్ల వేళలివే..

అలాగే, చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డు మధ్య మొత్తం 24 సర్వీసులు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఏప్రిల్ 11 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డు రైలు (07025)బీ ఏప్రిల్ 12వ తేదీ నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు– చర్లపల్లి (07026) మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. చర్లపల్లిలో ప్రతి శుక్రవారం రాత్రి 9.15 గంటలకు బయల్దేరనున్న రైలు (07025) మరుసటి రోజు మధ్యాహ్నం 12.15 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది. అలాగే, ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరనున్న రైలు (07026) మరుసటి రోజు ఉదయాన్నే 6 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు.
ఇరువైపులా నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి స్టేషన్లలో ఈ రైళు ఆగుతాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.

## కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి




సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. దొంగ చేతికి నేను ఇప్పుడే తాళాలు ఎందుకని ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పడం లేదు అని కేటీఆర్ తెలిపారు.
ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 100 డాక్యుమెంట్స్‌ని వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ అదే జరిగింది. ఐసిఐసిఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూ యాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఈ భూ కుంభకోణం కర్త కర్మ క్రియ సూత్రధారి పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం 12-04-2025

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**- సాంఘిక బహిష్కరణలు విధించే వీడీసీలపై కఠిన చర్యలు**

**- కలెక్టర్ స్పష్టీకరణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను, దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే, విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం అని, ఆ దిశగా తుది వరకు తన కృషిని కొనసాగించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర గురించి, వారు సమాజ



అసమానతలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలుసుకోవాలని సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. పరస్పర సమన్వయంతో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని ఆయా సంఘాల ప్రతినిధులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లవేళలా చొరవ చూపుతామని, ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

**సాంఘిక బహిష్కరణలు విధిస్తే కఠిన చర్యలు :-**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వీ.డీ.సీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పూలే జయంతి వేదిక ద్వారా స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి వీ.డీ.సీలు కృషి కొనసాగిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదని, అందుకు భిన్నంగా వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ తో ఒకటి రెండు రోజుల్లోనే చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టేలా చూస్తామని అన్నారు. సాంఘిక బహిష్కరణలు వంటి రుగ్మతలకు వ్యతిరేకంగా వివిధ సంఘాలు కూడా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఇంకనూ అక్కడక్కడ నెలకొని ఉన్న వివక్షతను రూపుమాపేందుకు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి అందించే ఈ.డబ్ల్యూ.సీ పత్రాలను సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేసేలా ఆర్డీఓలు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం విషయంలో నెలకొని ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు. పూలే ఆశయాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, 57 వేల ఉద్యోగ నియామకాలు జరిపిందని, హాస్టల్ విద్యార్థులకు గణనీయంగా డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, యువత స్వయం ఉపాధి కోసం పెద్ద ఎత్తున రాయితీతో కూడిన రుణాలు అందించి వారు ఎంపిక చేసుకునే యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. పూలే వంటి మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహాత్మా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్,రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు

# జ్యోతిభాపూలే 199 వ జయంతి వేడుకలు

**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జ్యోతిభాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి జ్యోతిభాపూలే సావిత్రి భాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం పోరాటం చేసి నేటి సమాజంలో బీసీ హక్కుల కోసం పోరాడేందుకు మనలో స్ఫూర్తిని నింపిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకి యువత ఉద్యమించాలి. గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలని బి.సి సంక్షేమ సంఘం జయంతి ఉత్సవాలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం



ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యా వికాసం వర్థిల్లాలని, సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తన జీవిత కాలం ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిభాపూలే అని కొనియాడారు. ఆడ పిల్లల విద్యాభ్యాసం కోసం వారి సతీమణి సావిత్రి భాయి పూలేను ఈ దేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అందించిన మహోన్నత మూర్తి పూలే అని గుర్తు చేశారు. పట్టణములో జ్యోతిభాపూలే సావిత్రి భాయ్ పూలే పుణ్య దంపతుల విగ్రహ ఏర్పాటుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం పోరాటం చేసి నేటి సమాజంలో బీసీ హక్కుల కోసం పోరాడేందుకు మనలో స్ఫూర్తిని నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రెయినేజీ సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11:** నిజామాబాద్ నగరంలోని డివిజన్లలో డ్రెయినేజీ సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిత్యం శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అధికారులను ఆదేశించారు. నాగారం 9వ డివిజన్లో ధన్ పాల్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించారు. నగరంలో డ్రెయినేజీ సమస్య కీలకంగా మారిందని,డ్రెయినేజీల్లో చెత్త,నీరు నిల్వ ఉండటం చూసి మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవసరం ఉన్న చోట డ్రెయినేజీలు , సీసీ రోడ్లు నిర్మించాలని అలాగే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అవసరం ఉన్న చోట వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని,బోర్స్ వేయాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మిభాయ్,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం తన సొంత నిధులతో వేయించిన మంచి నీటి బోర్స్ ను మున్సిపల్ అధికారులను స్వాధీనం చేశారు. వాటికి మీటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ లో ఎలక్ట్రికల్ స్తంభాలు,వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి మోహన్ రెడ్డి,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్,ఏఈ భూమేష్,బీజేపీ మండల అధ్యక్షులు నాగరాజు,స్థానిక మాజీ కార్పొరేషన్ సాయి వర్ధన్,కిరణ్,సుందర్ రాథోడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పూలె ఆశయాలను సాధిద్దాం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిబా పూలె ఆశయాలను సాధిద్దామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మహాత్మా జ్యోతి రావ్ పూలె 199వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్క్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మహాత్మా జ్యోతి రావ్ పూలె సామజిక తత్త్వవేతగా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులని కొనియాడారు. మన దేశ ప్రగతి యాత్రలో వెనుకబడటానికి వందల సంవత్సరాలు విదేశీయుల పాలనలో మ్రగ్గడానికి,మూఢచారాలు ప్రబలడానికి కారణం ప్రజల్లో జ్ఞానం లేకపోవడమే అని గుర్తించి సమాజంలో అందరిని విద్యావంతులను చేయాలనేవిషయంలో శ్రద్ధ



వహించకపోవడమేనన్న విషయాన్నీ గ్రహించి జ్యోతిరావు పులే తన జీవితం అంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు,స్త్రీలకు విద్య నేర్పించడానికి జీవితాన్ని అంకితం చేసారన్నారు. సత్యశోదక్ సమాజ్ ద్వారా సమాజంలో అసమానతలను,మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం చేసారన్నారు. జ్ఞానం లేకుంటే గౌరవం లభించదని, శిక్షణ లేకుంటే సమాజంలో సంస్కరణ సాధ్యం కాదని,స్త్రీలను విద్య అందించాలన్న సంకల్పంతో మొదట తన భార్య సావిత్రిభాయ్ విద్య నేర్పిచి పూణే నగరంలో మొదటిసారిగా బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించారని తెలియజేసారు. ఆంగ్లప్రభుత్వం పేదప్రజల కొరకు ఉచితంగా చదువు చెప్పించే ఏర్పాటు చేసి,వారి అజ్ఞానాన్ని,పేదరికాన్ని తొలగించి,ప్రజలను సుఖంగా,సంతృప్తిగా జీవించేటట్లు చూసుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని,బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన మహనీయులు పులే అని అన్నారు. పులే దంపతులు ఇరువురు సమాజంలో అసమానతలు,కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటం చేస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా,వితంతు గర్భిణీలకు అండగా,అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న మహనీయులు పులే దంపతులు అన్నారు. సమాజం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న,సంఘ బహిష్కరణలు చేసిన చివరికి తండ్రి కూడా ఇంటినుండి వెళ్లగొట్టిన వనవాసనికి రాముని వెంట సీతలా పులే వెంట సావిత్రి భాయ్ భర్త లక్షసాధనలో తోడుండి ఈ దేశానికి మొదటి పంతులమ్మ అయ్యి వారి జీవితాన్ని పూర్తిగా బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి,సమానత్వం కోసం పాటుపడటం జరిగిందన్నారు. నేటి సమాజం,యువత వారి ఆశయ సాధనలో నడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు,కార్పొరేటర్లు,మండల

# ఖమ్మం జిల్లాలో గంజాయి కలకలం



**ఖమ్మం (మన వెలుగు) ఏప్రిల్ 11 :** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి ఎం బంజర్ బస్టాండ్ లో ఓ వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని విఎం బంజర్ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన చెందిన బోయిన వెంకటరమణ అనే వ్యక్తి ఒరిస్సా నుండి సుమారు 70 వేల రూపాయల విలువ చేసే 1కేజీ 110 గ్రాముల ఎండు గంజాయిని భద్రాచలం నుండి విజయవాడ బస్సులో తరలిస్తున్నాడన్న పక్క సమాచారంతో విఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో తనిఖీ నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు. విజయవాడ బస్సులో గంజాయితో ప్రయాణిస్తున్న వెంకటరమణను పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి దొరకడంతో గంజాయిని స్వాధీన పరచుకుని అతనిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి పట్టణంలోని బర్కత్ పుర యూత్ ఆధ్వర్యంలో మదీన మస్జిద్ లో జుమ్మా నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14, 25, 26 ఆర్టికల్స్ లను నేరుగా ఉల్లంఘించడమే అవుతుందని, దీని ద్వారా ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం, ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని, ఈ బిల్లు ద్వారా మసీదులు, ఈద్గాలు, శ్మశాన వాటికలు, అశూర్ ఖానా లు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, ఇది వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముఫ్తీ అబూ బకర్, యం.డి. ఖదీర్, యం.డి. రయీస్, తమీజ్ బర్కత్ పుర యూత్ అధ్యక్షులు ఖాజా అజీమ్, ఉపాధ్యక్షులు సమీర్, సోహేల్, అష్వక్, సమీర్, ఆబిద్, ముజ్జు, అలీం, ఆసీఫ్, సుమేర్,

# ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి

**సంగారెడ్డి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ బి సి బహుజన,మైనారిటీ నాయకులు.సంగారెడ్డి జిల్లా కేంద్రం లో జరిగిన మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలె విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి, బహుజన, మైనారిటీ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మరియు మైనారిటీ టీ జె ఏ సి నాయకులు ఎం జి అన్వార్ మాట్లాడుతూ స్వాతంత్ర నికి పూర్వం వంద ఏబై ఏండ్ల క్రితమే జ్యోతి రావు పూలె బహుజనులకు సామాజిక న్యాయం కోసం స్త్రీ విద్య మరియు



సమానత్వం కోసం అగ్రకులల వారి తో పోరాటం చేసి బహుజన వర్గాల సామాజిక హక్కులు కాపాడిన మహనీయుడు జ్యోతి రావు పూలె అన్నారు అయన ఆశయల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు బడ్జెట్ కేటాయింపులలో, సామాజిక న్యాయం కోసం బహుజనుల విద్య ఉపాధి అవకాశల కోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయింపులు చేసి రాజ్యాంగ ఫలాలు, చట్ట బద్దంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చుడాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బహుజన నాయకులు జి. మల్లయ్య. ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, మున్సిపల్ కౌన్సిలర్, చిత్తరి యాదగిరి,శ్రీ జగద్గురు రవి దాస్ మోచి సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు రాజు మార్కుంది,పట్టణ అధ్యక్షులు కానేరి సీతారాం, టీజెస్ యువత జిల్లా అధ్యక్షులు బహుజన సంఘం నాయకులు పాండు,కిషోర్, డి. కిషోర్, హమిలిపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ.. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ ఆదేశం



### రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంతా చేపడుతోన్న ఫ్యూచర్ సిటీ వరకు హైదరాబాద్ మెట్రో సేవలను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే దిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ వర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలన్నారు. హెచ్ఎండీఏ, ఎఫ్ఎస్‌డీఏ(ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ) సంయుక్తంగా ఈ మెట్రో రూట్ విస్తరణ బాధ్యత తీసుకోవాలన్నారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా మొత్తం 76.4 కిలోమీటర్ల విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రీజినల్ రింగ్ రోడ్డు పనులనూ వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు.

## తక్షణమే ఏపీని నిలువరించాలి: జీఆర్ఎంబీకి తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ

హైదరాబాద్: గోదావరి-బనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ కార్యాలయం లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని కోరింది. "ఈ నెల 7న జరిగిన సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించాం. గోదావరి-బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారు. కానీ, మరుసటి రోజే ఏపీ జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆలస్యం చేయకుండా తక్షణమే ఏపీని నిలువరించాలి"అని

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 11:** మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిభాపూలే కు భారత రత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత లు కేంద్రప్రభుత్వం ను కోరారు.శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కులో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ. కార్యక్రమంలో జ్యోతీభాపూలే,సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్.రమణ, టి.జీవన్ రెడ్డి,దావా వసంత లు మాట్లాడుతూ పూలే మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చారన్నారు. మహిళా సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు రూ.500 గ్యాస్ సిలెండర్ పథకాలు ఆమలు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో వెనుకబడిన కులాలకి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించిన విధంగా



అమల్లోకి తీసుకు రావాలన్నారు.పూలే జయంతి రోజున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని,కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.పూలే దంపతుల విగ్రహాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్పందన,టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ,రాష్ట్ర నేత మానాల కిషన్,బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండ బేరి నరేష్,బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,బైరి రాధ, ములస్తం శివ ప్రసాద్,జాజాల రమేష్, పి.హన్మంత్ రెడ్డి,కొక్కు గంగాధర్,ముఖేష్ ఖన్నా,చింతల గంగాధర్,తిరుపురం రాం చందర్,పెండెం చిన్న గంగాధర్,సంజయ్ సామ్రాట్,రాపర్తి రవి,పూసాల ఆశోక్ రావు,వెల్మల ప్రకాష్ రావు,పుప్పాల నర్సింగ రావు, దుమాల రాజ్ కుమార్,జిల్లా,డివిజన్,వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి


### - బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతిబా పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతి భా పూలే 199 వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిభా పూలే ప్రముఖ సంఘ సంస్కర్త, బహుజనుల వెనుకబాటుకు విద్య లేకపోవడమే అని గ్రహించి 180 సంవత్సరాల క్రితమే మొట్టమొదట




అనేక పాఠశాలలు స్థాపించి విద్య ను అందించిన ఘనత జ్యోతిభా పూలే దంపతులకు దక్కుతుందని అన్నారు. ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు రమేష్, మహిళా

## అన్నామలై సేవలు భేష్.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశంసలు



తమిళనాడు భాజపా అధ్యక్షుడు కె.అన్నామలైను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశంసించారు.

దిల్లీ: తమిళనాడు భాజపా అధ్యక్షుడు కె.అన్నామలైను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. తమిళనాడు భాజపా కొత్త అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా శుక్రవారం నయినార్ నాగేంద్రన్ నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో.. ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై పనితీరు ప్రశంసనీయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విధానాలను ప్రజలకు చేరవేయడంలోనైనా, పార్టీ కారక్రమాలను గ్రామ గ్రామానికీ తీసుకెళ్లడంలోనైనా ఆయన కృషి అపూర్వమైనదని కొనియాడారు. అన్నామలై సంస్థాగత నైపుణ్యాలను పార్టీ జాతీయ స్థాయిలో వినియోగించుకుంటుందని పేర్కొన్నారు.

### తమిళనాడు పార్టీ కొత్త అధ్యక్షుడిగా నాగేంద్రన్?

మరోవైపు, తమిళనాడు భాజపా అధ్యక్ష ఎన్నికల బరిలో ఈసారి ఉండబోనని ఇటీవల అన్నామలై ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పదవికి తిరునల్వేలి భాజపా ఎమ్మెల్యే నయినార్ నాగేంద్రన్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆయన కొనసాగుతున్నారు. టి.నగర్‌లోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి విచ్చేసి ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలుచేయడంతో ఎన్నిక లాంఛనమేనని వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్ష పదవికి నాగేంద్రన్ పేరును కె.అన్నామలై, కేంద్రమంత్రి ఎల్.మురుగన్, కేంద్ర మాజీ మంత్రి పోన్ రాధాకృష్ణన్‌తో పాటు, మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### - 5 వేల రూపాయలు జరిమాన

**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) ఏప్రిల్ 11 :** మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరపేట కు చెందిన షేక్ అహ్మద్ మేస్త్రి పనులు చేస్తూ జీవనం సాగిస్తాడు.2023 ఫిబ్రవరి 18న శివరాత్రిని పురస్కరించుకొని పనిలోకి వెళ్లకుండా అతని స్నేహితులతో కలిసి ఇంటి దగ్గర మద్యం సేవిస్తుండగా అతనితో చెట్పల్లి సురేష్ సిమ్ కార్డ్ విషయంలో గొడవ పెట్టుకొని మాట మాటా పెరిగి సురేష్ తన జేబులో ఉన్న నెయిల్ కటర్ తీసి షేక్ అహ్మద్ కడుపులో పొడువగా తీవ్ర రక్త స్రవం కావడంతో అది గమనించిన అతని బావమరిది షేక్ అహ్మద్ ను మెట్ పల్లి ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల హాస్పిటల్ కు తరలించారు. అక్కడి నుండి నిజామాబాద్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి బావమరిది ఫిర్యాదు మేరకు మెట్ పల్లి అప్పటి ఎస్ఐ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేయగా సి.ఐ లక్ష్మీనారాయణ దర్యాప్తు చేసిన నిదితుడు చెట్పల్లి సురేష్, (36) కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేసును విచారించిన జడ్జి నీలి నిందితునికి జీవిత ఖైదుతో పాటు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ కేసులో పీపీగా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్యామ్ రాజ్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్ మరియు సిఎంఎస్ లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ , పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.


## లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్



**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 11 :** జగిత్యాల కలెక్టరేట్ లోని ట్రెజరీ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘును 7 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన పవన్ అనే కానిస్టేబుల్ కు మంజూరైన సీపీఎస్ బిల్లులకు లంచం ఇవ్వాలని సీనియర్ అసిస్టెంట్ రఘు డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో సీనియర్ అసిస్టెంట్ రఘును శుక్రవారం ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక జైలుకే

### - ట్రాఫిక్ ఏసీపి టి.నారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** మైనర్లు వాహనాలు ఇస్తే యజమానులకు జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదని ట్రాఫిక్ ఏసీపి టి.నారాయణ అన్నారు. నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నగరంలో వాహనాలు నడుపుతున్న ఎనిమిది మంది మైనర్లను పట్టుకున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించినట్లు తెలిపారు. ఇకముందు నుండి ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూ.25వేల వరకు జరిమానా కూడా విధించబడుతుంద న్నారు. న్యాయస్థానాలు వాహన యజమానికి 3 సంవత్సరాలు జైలు శిక్ష,12 నెలల పాటు అట్టి వాహనం యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం ఉందన్నారు. అంతేకాక మైనర్ కి 25 సంవత్సరాలు వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి వీలులేదన్నారు.

## సీపీ సాయిచైతన్యను కలిసిన ఎంపీ అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 11 :** ఇటీవల నిజామాబాద్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్యను ఎంపీ అరవింద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర గురించి చర్చించారు. ఎంపీతో పాటు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్నారు.



# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల



చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

# మే 9ననే హరిహరవీరమల్లు విడుదల

## ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.

హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటించారు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో ఈ సినిమా షూటింగ్ లేట్ అయింది. ముందుగా మార్చి 28న విడుదల చేయాలని భావించినా.. మే 9కు వాయిదా వేశారు.

# ఇన్నాళ్ళకు మళ్లీ ఊపేసింది..

## ఈ బ్యూటీ దెబ్బకు థియేటర్స్‌లో దుమ్ముదుమారం




సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ముద్దుగుమ్మలు స్టార్ హీరోయిన్ రేంజ్ కు వెళ్ళడానికి చాలా ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ కొంతమంది భామలకు అదృష్టం కలిసి రాదు. ఎన్ని సినిమాలు చేసినా అవి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో మాత్రం క్రేజీ ఫోటోలు, వీడియోలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ డిజాస్టర్స్ కానీ అమ్మడి ఫాలోయింగ్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి.. కానీ క్రేజ్ మాత్రం కేక. అప్పుడెప్పుడో ఒక్కసారిగా పాపులర్ అయ్యి యూత్ ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇప్పుడు మరోసారి తన డాన్స్ తో మెప్పించింది. ఈ బ్యూటీ దెబ్బకు థియేటర్స్ ఈలలు గోలలతో మారుమ్రోగిపోతున్నాయి. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? అప్పట్లో కన్ను కొట్టి ఓవర్ నైట్ లో యూత్ లో ఫాలోయింగ్ పెంచుకుంది ఈ క్రేజీ భామ. అప్పట్లో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆమె కనిపించింది ఎవరో కాదు హాట్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. కానీ ప్రియా ప్రకాష్ కు మంచి క్రేజ్ వచ్చింది. ఈ అమ్మడు కన్ను కొట్టి క్రేజ్ సొంతం చేసుకుంది అప్పట్లో..ఆతర్వాత మలయాళంలో వరుసగా సినిమాలు చేసింది. ఇక తెలుగులో నితిన్ హీరోగా నటించిన చెక్ అనే సినిమాతో అడుగు పెట్టింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కేరళకు చెందిన ఈ బ్యూటీ మలయాళ సినిమాలతో పాటు తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. ఇక రీసెంట్ గా అజిత్ హీరోగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. ఈ సినిమాలో కీలక పాత్రలో ప్రియా ప్రకాష్ వారియర్ నటించింది. కాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో ప్రియా తన అందాలతో ఆకట్టుకుంది. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ప్రియా ప్రకాష్ అందాలకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాని ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ తెగ వైరల్ చేస్తున్నారు. దాంతో ప్రియా ప్రకాష్ వారియర్ పేరు ఎక్స్ లో ట్రెండింగ్ లో ఉంది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఆమె కనిపిస్తుంది.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.


# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ



వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

# కొత్తగా స్కూల్‌కు వెళుతున్నట్లుగా ఉంది

## దర్శకత్వ బాధ్యతలపై హృత్రిక్ రోషన్



హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళ్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు.

ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అలాగే ఓ కీలక పాత్రలో నోరా ఫతేహి కనిపించనున్నట్లు- సమాచారం.